క్లుప్తంగా

మంత్రిని కలిసిన ఉపాధ్యాయులు



మంత్రి ఉషశ్రీచరణ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పెనుకొండ: రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీచరణ్‌ను 1998 డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశం పొందిన పలువురు ఉపాధ్యాయులు శుక్రవారం రాత్రి మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. పదవీ విరమణ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, అలాగే ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే సీఎం ఓఎస్‌డి ధనుంజయరెడ్డి, పూనం మాలకొండయ్యతో విషయాన్ని చర్చించారు. ముఖ్యమంత్రితో చర్చించి తప్పక న్యాయం చేస్తామని ఓఎస్‌డీ అధికారులు హామీ ఇచ్చారు. మంత్రిని కలసిన వారిలో వైఎస్సార్ టీఎఫ్ నాయకులు కాడిశెట్టి శ్రీనివాసులు, సాయినాథ్‌రెడ్డి, వెంకటేష్, అబుబాకర్ సిద్దిక్, మహబూబ్‌బాషా, సూర్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనుకొండ: పట్టణంలోని మంత్రి ఉషశ్రీచరణ్ కార్యాలయం వద్ద శుక్రవారం మంత్రి బాధితులకు రూ.18,20,000 చెక్కులను అందించారు. గతంలో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న బాధితులు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయానికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన మొత్తాన్ని మంత్రి ఉషశ్రీచరణ్ లబ్ధిదారులకు అందించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

అమరాపురం: స్థానిక విశ్రాంతి భవనం ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి బూత్ కమిటీ, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్‌కుమార్, ఎన్నికల పరిశీలకులు ప్రసాద్‌రెడ్డి, సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతారన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ ఈరన్న తదితరులు

అమరాపురం: మండలంలోని కె.శివరం గ్రామ పంచాయతీ పరిధిలోని పి.శివరం గ్రామంలో శుక్రవారం ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచ్ మంజుల రూ.2 కోట్లతో నిర్మించనున్న సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మారెన్న, నాయకులు అంబరీష్, మంజునాథ, బసవరాజు, పుట్టన్న, మారప్ప పాల్గొన్నారు.

ముస్లింలతో ములాఖత్



జామియా మసీదు వద్ద ముస్లింలతో మాట్లాడుతున్న శ్రీచరణ్‌రెడ్డి

గోరంట్ల: పవిత్ర రంజాన్ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా గోరంట్ల పట్టణంలోని జామీయ మసీదుతో పాటు పలు మసీదులకు చెందిన ముస్లింలతో మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్‌రెడ్డి ములాఖత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలా మంచిచేసిన సీఎం జగన్ ఆశీర్వదించాలని చరణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా సరస్వతీ పూజ

గుడిబండ/ అగళి: గుడిబండ మండలంలోని సీసీ గిరి ఉన్నత పాఠశాల, అగళి మండల పరిధిలోని మధూడి, పీ బ్యాడగేర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సరస్వతీ పూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. విద్యార్థులందరూ సరస్వతీ మంత్రాన్ని పఠించారు.

మహిళా సాధికారతే జగనన్న ధ్యేయం



మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



పెనుకొండలో వైఎస్సార్ చేయూత సభలో సీఎం జగన్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

- చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు
- ఎవరెవరితో జతకట్టినా గెలుపు వైఎస్సార్‌సీపీదే
- మంత్రి ఉషశ్రీచరణ్

పెనుకొండ: మహిళా సాధికారతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్‌యార్డ్‌లో శుక్రవారం పెనుకొండ, రొద్దం, గోరంట్ల మండలాలకు చెందిన మహిళలకు వైఎస్సార్ చేయూతకు సంబంధించి రూ.21 కోట్ల మెగా చెక్‌ను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పట్ల ప్రత్యేక అభిమానంతో వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నారని తెలిపారు. 45 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు ప్రతి ఏటా రూ.18,750 చొప్పున మహిళల ఖాతాల్లో జమ చేసి ఆయా కుటుంబాల్లో సంతోషాలను నింపారన్నారు. కరోనాను సైతం ధైర్యంగా ఎదుర్కొని డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, వడ్డీ మాఫీ, అమ్మఒడి, విద్యాదీవెన, పింఛన్ల పంపిణీ, ఇళ్ల నిర్మాణం, రైతు భరోసా వంటి అనేక పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అందుకే పేదలకు మరింత మంచి జరిగేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింతగా పెంచి ఇస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు అండ్ కో మోసపూరిత హామీలు ఇస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ తెలిపారు. ప్రజలు ఆ హామీలన్నింటినీ నమ్మకూడదని కోరారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక పట్టించుకున్న పాపాన లేదని అందరూ గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఒక్కటై జగనన్నను ఓడించాలని వస్తున్నారని అయితే ఇది సాధ్యమయ్యే పనేనా అని మంత్రి మహిళలను ప్రశ్నించారు. ఎవరెవరు ఎవరితో కలసి ఎన్నికల బరిలోకి దిగినా వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని, ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్న బాధ్యతలు స్వీకరించడం పక్కా అన్నారు.

స్పందన ఓర్వలేకనే టీడీపీ కుయుక్తులు

వైఎస్సార్‌సీపీ ధాటిని తట్టుకోవడం పెనుకొండ నియోజకవర్గంలోని టీడీపీ నాయకుల వల్ల కావడం లేదని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. ఈ నేపథ్యంలోనే కుయుక్తులకు తెరలేపి వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు చించడం, దుష్ప్రచారాలు చేయడం, ఫ్లెక్సీలకు నిప్పు పెట్టడం వంటి దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ బడుగుల అభివృద్ధి కోసం జగనన్న తపిస్తున్నాడని మంత్రి పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారన్నారు. నేడు జగనన్న చేయూత ద్వారా ఈ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్కరికీ రూ. 75 వేలు వేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలు త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండలో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అబద్ధాలు చెప్పేవాళ్లను నమ్మొద్దు

చంద్రబాబు గతంలో ఏం చేశావంటే సమాధానం మాత్రం చెప్పడు కాని, జగనన్నను, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను, వైఎస్సార్‌సీపీని తిట్టడం పనిగా పెట్టుకున్నాడని మంత్రి ఉషశ్రీచరణ్ విమర్శించారు. జగనన్నను తిడితే ప్రజలు టీడీపీకి ఓటు వేయరన్న విషయం చంద్రబాబుకు అర్థం కావడం లేదన్నారు. ఎన్నికలు దగ్గర వచ్చిన సమయంలో అబద్ధాలు చెప్పే అనేక మంది వస్తారని, వారి మాటలు వింటే మన జీవితాలు ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తారన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 25 లక్షలు ప్రతి కుటుంబానికి అందే అవకాశం లభించిందంటే దానికి కారణం జగనన్నే అన్నారు. ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా సింహం సింగల్‌గా వస్తుందన్నారు. మంచి చేసే వ్యక్తిని భగవంతుడు కాపాడుతాడన్నారు.

జగనన్నకు జైకొట్టిన మహిళలు

వైఎస్సార్ చేయూత సభకు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. సభ జరుగుతున్నంత సేపు జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రావాలి జగన్, కావాలి జగన్ అంటూ చేతులు పైకెత్తి నినాదాలు చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వైఎసార్‌సీపీ మండల, టౌన్ కన్వీనర్ నాగలూరుబాబు, బోయ నరసింహ, సింగిల్‌విండో అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు శ్రీకాంత్‌రెడ్డి, నీరగంటి వెంకటరాముడు, రొద్దం ఎంపీపీ చంద్రశేఖర్, కౌన్సిలర్లు సుధాకరరెడ్డి, రఘునాథరెడ్డి, తయూబ్, శేషాద్రి, భాస్కర్‌నాయక్, కొండలరాయుడు, తిమ్మారెడ్డి, గోపాలరెడ్డి, యాసిన్,ఫరీద్, శ్రీరాములు, నేమతుల్లా, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి: మండలంలోని శిరివరం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని శిరివరం, గోపిందేవరపల్లి, మానేపల్లి, గౌరిగానపల్లి, వెంకటాపురం, తిరుమలదేవరపల్లి, కోడిపల్లి, విబూతిపల్లి, నాగేపల్లి, కొత్తపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, గమనించి వినియోగదారులు సహకరించాలన్నారు.

ప్రవర్తన మార్చుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్

హిందూపురం: క్షణికావేశంలో తప్పులు చేసి ఖైదీలుగా శిక్షలు అనుభవించి తిరిగి వెళ్తున్న వారు ప్రవర్తన మార్చుకొని ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ సూచించారు. శుక్రవారం స్థానిక సబ్ జైలును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌జైలులోని ఖైదీలు, వారికి అందుతున్న సదుపాయాలపై సబ్‌జైల్ అధికారి అంజినాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. ఏ కేసులో నిందితులుగా ఉన్నారు? ఎప్పటి నుంచి శిక్ష అనుభవిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు పార్వతీ, నరసింహమూర్తి, శివకుమార్, లోక్ అదాలత్ సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు



సమావేశమైన పెనుకొండ డీఎస్పీ బాజీజాన్‌సైదా, కర్ణాటక డీఎస్పీలు

మడకశిర: 'త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలను సజావుగా జరిపించడానికి సమన్వయంతో పని చేద్దాం, సరిహద్దులో ఉంటున్న కర్ణాటక పోలీసులు సహకరించాలి' అని పెనుకొండ డీఎస్పీ బాజీజాన్ సైదా కోరారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహంలో మడకశిర నియోజకవర్గంలో సరిహద్దులో ఉంటున్న కర్ణాటక పోలీస్ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దులో మద్యం , నగదు తరలిరాకుండా నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో మధుగిరి, శిర డీఎస్పీలు రామచంద్రప్ప, శేఖర్, పావగడ సీఐలు సురేష్, గిరీష్, మధుగిరి సీఐ రవి, స్థానిక సీఐలు మనోహర్, రాజ్‌కుమార్, ఎస్‌ఐలు జనార్దన్‌నాయుడు, వీరేష్, మధురామచంద్రుడు, మునిప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నీటి సరఫరాలో మార్పులు

పెనుకొండ: వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాలో మార్పులు చేసినట్లు నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ తెలిపారు. మంచి నీటి సరఫరా రోజుకు 3 గంటల బదులు 2 గంటలు, సాధారణ నీటి సరఫరా రోజుకు 4 గంటల బదులు 3 గంటలకు మార్చామన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు

హిందూపురం: వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మనోజ్ జూలియట్ ఆధ్వర్యంలో పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటిరోజున మజ్జిగ పంపిణీ చేశారు. పట్టణంలోని ఇందిరానగర్, పల్లనీ నగర్, చిన్న మార్కెట్ తదితర ప్రధాన కూడలిల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.

రెండేళ్లలో పనుల పూర్తి

పావగడ: స్థానిక తిరుమణి సోలార్ పార్క్‌కు సంబంధించి 2 వేల మెగావాట్ల సామర్థ్యం గల రెండో దశ పనులు రెండేళ్లలో పూర్తవుతాయని రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి కేజే జార్జ్ తెలిపారు. స్థానిక తిరుమణి సోలార్ పార్క్‌ను మంత్రి శుక్రవారం సందర్శించారు. ఎమ్మెల్యే వెంకటేశ్ , మాజీ మంత్రి వెంకటరమణప్ప, సోలార్ పార్క్ అధికారులు రుద్రప్పయ్య, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

గుడిబండ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం తాగునీటి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మనునాయక్, ఎంపీడీఓ బంగారమ్మ, ఈఓఆర్డీ నాగరాజునాయక్, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు.

ఉచిత రక్తదాన శిబిరం

హిందూపురం టౌన్: తూమకుంట చెక్‌పోస్టులోని కుశాల్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, చిక్కబళ్లాపుర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

హిందూపురం టౌన్: ఇంటర్ మీడియట్ పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. పట్టణంలోని 9 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు జరగ్గా 3,137 మంది విద్యార్థులకుగాను 3,089 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు. 48 మంది గైర్హాజరైనట్లు చెప్పారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని బైరేకుంట వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్షకు 209 మంది హాజరుకావాల్సి ఉండగా 199 మంది పరీక్ష రాసినట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. 9 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పోలీసుల కవాతు

చిలమత్తూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీఎస్పీ కంజాక్షన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని 44వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్, కొడికొండ, సోమఘట్ట గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈరన్న, చిలమత్తూరు, లేపాక్షి ఎస్‌ఐలు గంగాధర్, గోపీ, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

అగళి: పోషక విలువలు ఉన్న ఆహరంతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ నాగమల్లేశ్వరి సూచించారు. కసాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ లిలావతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించి పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలిచ్చారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం

- సంక్షేమాభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి



మడకశిర: బూత్ కమిటీ సభ్యులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఈరలక్కప్ప, పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు

మడకశిర/అగళి/రొళ్ల : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ ఎన్నికల పరిశీలకులు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మారుతీనగర్‌లో సమన్వయకర్త ఈరలక్కప్ప ఇంటి ఆవరణలో మడకశిరరూరల్, అర్బన్‌కు సంబంధించి 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' కార్యక్రమం జరిగింది. అలాగే అగళి, రొళ్ల మండల కేంద్రాల్లో కూడా మేము సిద్ధం - మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిరలోనూ మరోసారి వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారన్నారు. క్షేత్రస్థాయిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, బూత్ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. గెలుపే ధ్యేయంగా ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలు కూడా వైఎస్ఆర్‌సీపీ వైపే ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలన్నారు.

ప్రతిపక్షాల కుట్రలను జనం నమ్మరు

రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీ మేరకు సకాలంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబుతో పాటు ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, కుమారుడు లోకేష్ ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. వారు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన కూడా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం కావాలన్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు మేము సిద్ధం- మా బూత్ సిద్ధం కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రొళ్ల వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్ రొళ్ల మండలం వలంటీర్ల సహాయ నిధికి రూ.5 లక్షలు విరాళం ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జీబీ శివకుమార్, కాంతరాజు, జెడ్పీటీసీ సభ్యులు భూతరాజు, సరోజమ్మ, అనంతరాజు, రొళ్ల ఎంపీపీ కవిత, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజుగౌడ్, శాలిని, వైస్ ఎంపీపీ శ్రీరామరెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, వైఎస్సార్ మడకశిర పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప , అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, రొళ్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డి , బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, జేసీఎస్ కన్వీనర్ శివన్న, బీసీ సెల్ నాయకులు కల్లుమర్రి శ్రీరాములు, తిమ్మప్ప, బేకరి నాగరాజు, సత్యనారాయణ, తాలూకా, పట్టణ జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్ర, విక్రమ్, మండల పీఎంపీ కన్వీనర్ జమ్మానిపల్లి మూర్తి, రొళ్ల జేసీఎస్ మండల కన్వీనర్లు నాగేంద్ర, లోకేష్, వైస్ ఎంపీపీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం

మడకశిర: ఎన్నికల ప్రచార రథాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, ఆ పార్టీ పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు పట్టణంలోని మారుతీనగర్‌లో ఈరలక్కప్ప గృహప్రవేశం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.


గుండుమలలో టీడీపీకి షాక్



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

మడకశిర: మండలంలోని గుండుమల గ్రామ పంచాయతీ పరిధిలో టీడీపీకి షాక్ తగిలింది. ఎన్నడూ లేని విధంగా ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని కేఎస్ తండా, సీఎం తండా గ్రామాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు శుక్రవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికీ ఆయన కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గుండుమల పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు జయప్ప, చంద్రశేఖర్, మల్లికార్జున తదితరుల ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. గుండుమల టీడీపీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి సొంత పంచాయతీ కావడం గమనార్హం. వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారిలో గోవిందనాయక్, శివకుమార్, శ్రీకాంత్, తిప్పేష్‌నాయక్, రామాంజినేయులు, చంద్రనాయక్, ఉమేష్‌నాయక్‌తో పాటు పలువురు ఉన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు



మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న దీపిక తదితరులు



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక

లేపాక్షి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక తెలిపారు. శుక్రవారం ఉదయం లేపాక్షిలోని ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాలులో జరిగిన వైఎస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు 600 హామీలను ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. ముఖ్యంగా పసుపు -కుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలను నట్టేట ముంచారన్నారు. అలాంటి వారి మాటలను ఎవరూ నమ్మకూడదన్నారు. అయితే 45-60 సంవత్సరాల మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు సంవత్సరానికి రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75 వేలు నేరుగా మహిళ ఖాతాల్లోకి జమ చేశారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వైఎస్సార్ చేయూత కింద 3084 మంది మహిళలకు రూ. 5.78 కోట్లు ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్, బీజేపీ తప్పుడు హామీలతో ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మకుండా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఏసీ రామిరెడ్డి, ఏపీఎం జయచంద్ర, రామకృష్ణ, వైస్ ఎంపీపీ లీలావతి, కోఆప్షన్ సభ్యులు బషీర్, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు శారద, కోశాధికారి ఆదెమ్మ, నాయకులు చలపతి, ప్రభాకర్, మాధవరెడ్డి, ఇర్ఫాన్, ప్రసాద్, శంకరరెడ్డి, గోపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ఎస్ ఖ్యాతిని చాటాలి



మాట్లాడుతున్న స్టేట్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ మురళీమోహన్

పరిగి: ఏపీఆర్ఎస్ కొడిగెనహళ్లి పాఠశాల ఖ్యాతిని మరింతగా చాటాలని పాఠశాల పూర్వ విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ మురళీమోహన్ అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం గత పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్టేట్ లెవెల్ ర్యాంకులను కైవసం చేసుకున్న ఇలాహీ, నరసింహనాయుడు, లక్ష్మీవసంత్‌లకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు, అగ్నిమాపకశాఖ అధికారులు హేమంత్‌రెడ్డి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న గౌరీశంకర్

అగళి: మండల కేంద్రంతో పాటు రామనపల్లి, దాసేగౌడనహళ్లి, ముక్కడాంపల్లి, కెంకెర గ్రామంలో గుర్తించిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మడకశిర ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్ పరిశీలించారు. మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఎంఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడ్ పాల్గొన్నారు.